నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శనివారం | మార్చి 29, 2025 | www.navatelangana.com

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మౌన నిరసన



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నమాజ్ తర్వాత బ్లాక్ బ్యాచ్ ధరించి ముస్లింలందరూ మౌన నిరసన చేశారు. అల్ ఇండియా లేవల్ లో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ రంజాన్ చివరి శుక్రవారం జుమ్మతుల్ విధ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పిలుపు ఇవ్వగా అల్ ఫైజ్ వెల్ఫేర్సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం రైల్వే స్టేషన్ సమీపంలోని మజీద్ వద్ద ప్రార్థనలకు వచ్చిన ముస్లింలందరి చేతికి నల్ల బ్యాచ్‌లు కట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ మౌలానా గులాం మొహమ్మద్ , ఆర్టీసీ రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్ సోఫీ, అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా , కార్యదర్శి మొహమ్మద్ యాకూబ్, నాయకులు మొహమ్మద్ షబ్బీర్ మాజీ వైస్ చైర్మన్, ముఖుంబిల్ మాజీ కౌన్సిలర్,అవేజ్ నాయకుడు , మౌలానా ముబారక్, ముజాహిద్, మొహమ్మద్ భాయ్, నదీమ్, మహబూబ్ అలీ, ముస్లింలు పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నవాబుపేటకు చెందిన రమావత్ వినోద్ వృత్తి రీత్యా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఓ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ తోటి ఉద్యోగి అయిన మహబూబ్‌నగర్ కు చెందిన సోహెల్ ఇరువురు ఈ నెల 24న చిన్నపాటి గొడవపడ్డారు. మరుసటి రోజు ఇంటికి వచ్చి తిరిగి 25వ తేదీన మహబూబ్‌నగర్‌కు బస్సులో పోతుండగా సోహెల్ తనను వెంబడించి బస్సు ఆపి నానా బూతులు తిడుతూ అసభ్యంగా మాట్లాడుతూ కిందపడేసి కొట్టాడని తెలిపారు.వారిని ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకొని సోహెల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

మహిళలకు బ్యాంకు రుణాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన సొంత నిధులతో మహబూబ్ నగర్ ఫస్ట్ (నవరత్నాలు) లో కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు బ్యాంకు అధికారులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని నవ రత్నాల పర్యవేక్షకులు గుండా మనోహర్ తెలిపారు. శుక్రవారం నవరత్నాల కార్యాలయంలో బ్యూటీషన్,కంప్యూటర్,ఫ్యాషన్ డిజైనింగ్ లలో 240 మంది నిరుద్యోగ మహిళలకు రుణాల కోసం మహిళల బ్యాంకు అకౌంట్లు ఇతర వివరాలను అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా పరవేక్షకులు మాట్లాడుతూ నైపుణ్య శిక్షణను ట్రేనర్స్ ను నియమించి, మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ చేసుకున్నారని వెల్లడించారు.. శిక్షణ పొందిన వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి శిక్షణ పొందిన వారికి అవసరమైన రుణాలు ఇవ్వాలని బ్యాంకు మేనేజర్ లకు ఆయన సూచించారు. ఎమ్మెల్యే సూచన మేరకు బ్యాంక్ అధికారులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. రుణాలు పొందాలంటే అకౌంట్ కలిగి ఉండడం తప్పని సరి కాబట్టి, మహబూబ్‌నగర్ ఫస్ట్ (నవరత్నాలు) కేంద్రంలో గతంలో శిక్షణ పొందిన వారికి ఇప్పుడు శిక్షణ తీసుకుంటున్న వారికి,మహబూబ్ నగర్ ఫస్ట్ (నవ రత్నాలు) కార్యాలయంలో శుక్రవారం కెనరా బ్యాంక్ అధికారులు జీరో అకౌంట్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంచార్జీ నిజలింగప్ప, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఏప్రిల్ 3 నుంచి పాదయాత్ర

నవతెలంగాణ- బాలానగర్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బాలానగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన నివాసంలో 37 గ్రామ పంచాయతీలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో ప్రసంగించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకం తో పాటు వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.ఉగాది పండుగ నుంచి తెల్లరేషన్‌కార్డు కలిగిన వారికి సన్నబియ్యం.500 సబ్సిడీ గ్యాస్ పథకం.పెన్షన్ తదితర పథకాలను ప్రజలకు తీసుకువెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తలు ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ.బీసీ.మైనార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆది రమణారెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, కేఎస్ఆర్ వెంకటరెడ్డి, హరి సింగ్ నాయక్, దత్తాత్రేయ నందీశ్వర్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉన్నారు.

బీఎస్సీ నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ మండల కేంద్రానికి చెందిన మణిదీప్ (18). హైదరాబాదులో బిఎస్సీ నర్సింగ్ విద్యార్థిగా కోర్సు చేస్తున్నాడు. మణిదీప్ ప్రస్తుతం ఈనాడు. నవతెలంగాణ పలు పత్రికలు డిస్ట్రిబ్యూట్ చేసేవారు.గురువారం రాత్రి తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డట్లు బాలనగర్ ఎస్ఐ లెనిన్ తెలిపారు.శవాన్ని జడ్చర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.ఎంక్వయిరీలో బెట్టింగా మరేమైనా అనుమానాలు ఉన్నాయా.. ఆరాధిస్తున్నారు. మృతునికి తల్లి తండ్రి ఇద్దరు చెల్లెలు ఉన్నారని తెలిపారు.

చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలి

- కొడిదల రాము, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



ఎస్సీ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టరు చిక్కుడు వంశీకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొడిదల రాము డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా డాక్టర్‌గా ఈ ప్రాంత ప్రజల మనుసులను గెలిచిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరుందన్నారు. 2023లో జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో నాగర్‌కర్నూల్ డీసీసీ అధ్యక్షుడిగా ఉండి ఈ జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ స్థానాల గెలుపుకు కారణం అయ్యాడని గుర్తు చేశారు. 2024లో జరిగిన పార్లమెంటు స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకోవడానికి ఆయనే కారణం అని చెప్పవచ్చు అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఆర్థికంగా చితికిపోయినా.. కాంగ్రెస్ పార్టీని వీడలేదని వైద్య వృత్తిని నమ్ముకొని జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చారని కొని యాడారు. మాదిగ సమాజిక వర్గం అనే ఒక ఈక్వేషన్‌ను పరిగణలోకి తీసు కోవడం సరికాదని మంత్రి పదువల విషయంలో ప్రజల మనిషి కాంగ్రెస్ బలో పేతం కోసం ఎవరు కృషి చేశారో పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే జిల్లా నుండి జూపల్లి కృష్ణారావు ఉన్నారని అత్యధిక ఎస్సీ సామాజిక వర్గం ఉన్న ఈ పార్లమెంటు నియోజక వర్గ పరిధిలోని అచ్చంపట ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణకు మంత్రి పదవి ఇస్తే... సామాజికంగా న్యాయం చేసినట్లు అవుతుందని ఆయన గుర్తు చేశారు.

సంపులో పడి వివాహిత మృతి

జడ్చర్ల : జడ్చర్ల పట్టణంలోని రంగారావు తోటలో గల జి శివకుమార్ ఇంట్లో అద్దెకునివాసముంటున్న చాకలి పూజ. భర్తతో విడిపోయి ఒంటరిగా నివాస ముంటుంది. ఆమె రోజు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించేది. గురువారం మధ్యాహ్నం తన తల్లితో కలిసి కళ్ళు తాగి ఇంటికి వచ్చింది. తాగిన మైకంలో సంపులో నీటిని తోడు కునేందుకు వెళ్ళగా కాలుజారి ప్రమాదవశత్తు సంపులో పడి చనిపోయింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు సమయంలో తల్లి ఫోన్ చేయగా ఎంతకు లిఫ్ట్ చేయకపోవడంతో ఇంటికి వచ్చి చూడగా కనిపించలేదు. మంచినీటి సంపు దగ్గర చీర కనిపించడంతో వెళ్లి చూడగా నీటిలో శవమై తేలి ఉంది. ఆది చూసిన ఆమె చుట్టుపక్కల వారికి చెప్పడంతో వారు పోలీసు వారికి సమాచారం ఇచ్చారు. అనంతరం ఫైర్ సిబ్బందితో సంపులో ఉన్న పూజను బయటకు తీశారు. తన కూతురు చనిపోవడానికి ఎవరి పైన ఏ లాంటి అనుమానాలు లేవని తల్లి చాకలి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

బాధితులకు జవాబుదారీగా ఉండాలి : డీఎస్పీ

- పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్




పోలీస్ స్టేషనుకు వచ్చే బాధితులకు జవాబుదారీగా ఉండాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం నవాబుపేట పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలని ఎస్ఐ విక్రమ్ కు సూచించారు. ఎలాంటి కేసులు అయినా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాలు ,దొంగతనాలు,నేరాలపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. పెండింగ్ ఫిర్యాదులను వెంటనే పరిష్కారం చేయాలని, రోడ్డు ప్రమాదాలు శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక దృష్టి సారించాలని వారు సూచించారు.

పాలమూరు రంగారెడ్డి జాతీయ హోదా తిరస్కరణ

- పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా లేనట్లే
- రాష్ట్ర ప్రతిపాధనను తిరస్కరించిన కేంద్రం
- జలవివాదం పేరుతో మోడి మోండి చేయ్యి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టును జాతీయ హోదా ఇవ్వాలని కోరిన ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించింది.ముఖ్యంగా పక్క రాష్ట్రం జలవివాదం పరిష్కారం కాలేదన్న సాకు చూపి మనకు జాతీయ హోద ఇవ్వకపోవడం అనాలోచిత చర్య అని పలువురు రాజకీయ నాయకులు విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగు నీటి ప్రాజెక్టు పట్ల కేంద్రం చూపుతున్న వివక్షే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణానది జలాల వినియోగంపై ఏపీ తెలంగాణ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం వివాదం కోర్టులో ఉంది. అందుకే కేంద్రం పాలమూరు రంగారెడ్డి విషయంలో ముందుకు వెళ్లలేదని తేల్చి చెప్పింది.కృష్ణా ట్రిబ్యునల్ సంబంధించిన చేపడతుందని జలశక్తి పేర్కొంది. నేపథ్యంలో రాష్ట్రం పంపిన ప్రాజెక్టు టెక్నో ఎకనమిక్ రిపోర్టును పరిగణలోకి తీసుకోలేమని చెప్పింది.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్
ప్రాంతీయప్రతినిధి




మొదటి నుంచి మోడీ తెలంగాణకు వ్యతిరేకమే



వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

తెలంగాణకు సాగునీరు అందించే సాగు నీరు అందించే పాలమూరు రంగారెడ్డిపై కేంద్రం మొదటి నుండి వివక్ష చూపుతోంది.ముఖ్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకానికి జాతీయ హోదా ఇస్తే...పాలమూరు రంగారెడ్డి త్వరిత గతిన పూర్తవుతోంది.మరోసారి పరిశీలించి జాతీయ హోదా ఇచ్చి ఉమ్మడి జిల్లాతో పాటు రంగారెడ్డి, వికారబాద్ సాగునీరు, హైదరాబాద్‌కు తాగునీరు ఇచ్చేందుకు సహకరించాలని కోరుతున్నాం.

పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వకపోవడం విచారకరం



కసిరెడ్డి నారాయణరెడ్డి
ఎమ్మెల్యే కల్వకుర్తి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హెూదా ఇవ్వకపోవడం విచారకరం. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు తోడు కేంద్రం సహకరిస్తే... తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందు తుంది. కేంద్రం మరోసారి పాలమూరు రంగారెడ్డి విషయంలో పునరాలోచించాలి.

కేంద్రం దిగిరావాలి



వార్ల వెంకటయ్య,
సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
నాగర్‌కర్నూల్

పాలమూరు రంగారెడ్డి విషయంలో కేంద్రం పంతం వీడి జాతీయ హోదా కల్పించాలి. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్లో పాలమూరు రంగారెడ్డి అత్యంత ప్రయోజనకరం. అందుకే ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత క్రమంలో జాతీయ హోదా కల్పించాలి.



తెలంగాణ చౌరస్తాలో నిరసన

ఐక్య ఉద్యమాలకు రైతంగం సిద్ధం కావాలి

- యస్ కెయం రాష్ట్ర కన్వీనర్ టీ సాగర్



నవ తెలంగాణ మహబూబ్‌నగర్

కేంద్ర ప్రభుత్వం పంజాబ్ రాష్ట్రంలో రైతు ఉద్యమంపై పోలీసుల అణచివేతను ఆపాలని, రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు కోసం ఐక్య ఉద్యమాలకు రైతంగం సిద్ధం కావాలని సంయుక్త కిసాన్ మోర్చా (యస్ కె యం) రాష్ట్ర కన్వీనర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రైతాంగానికి కనీస మద్దతు ధరల చట్టం చేస్తామని,రుణ విమోచన చట్టం చేస్తామని,పంటల బీమా రైతాంగానికి ఉపయోగ పడేలా మారుస్తామని, విద్యుత్ సవరణ బిల్లును రైతు సంఘాల తో చర్చించకుండా పార్లమెంటులో బిల్లు పెట్టమని హామీ ఇచ్చారు.కాని ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. బడా కార్పొరేట్ లకు 16 లక్షల కోట్లు మాఫీ చెయ్యడానికి డబ్బులు ఉన్నాయి తప్ప రైతు లను ఆదుకోవడానికి పైసల్లేవా అని ఆయన ప్రశ్నించారు. భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, పంజాబ్ పోలీసులు జగ్జీత్ సింగ్ దల్లెవాల్ , శ్రవాన్ సింగ్ పాంధర్‌లతో సహా 350 మంది రైతు నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి జైలులో పెట్టా రన్నారు. ఖనౌరి, శంభు సరిహద్దులలో ఆందోళన చేస్తున్న రైతుల టెంట్లు, వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి, ట్రాక్టర్ ట్రైలర్లు, ట్రాలీలు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సరైనది కాదన్నారు. 2025 మార్చి 3, 4 తేదీలలో పంజాబ్ అంతటా ఇలాంటి అణచివేత కొనసాగిందన్నారు. కార్యక్రమంలో ఆలిండియా యునైటెడ్ కిసాన్ సభ జిల్లా కార్యదర్శి సి హెచ్ రాంచందర్,ఎ రాములు, కిల్లెగోపాల్, లక్ష్మయ్య,రాజు,వెంకటేష్, కొండారెడ్డి పాల్గొన్నారు.

చెక్కు అందజేత



- విద్యా నిధిని జనవరిలో ప్రారంభం
- ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ విద్యా నిధికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కు ను శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కి అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ విద్యా నిధిని జనవరిలో ప్రారంభించామని, ఆసందర్భంగా విద్యా నిధికి ప్రతి నెలా తనకు వచ్చే జీతం నుంచి లక్ష రూపాయలు విరాళం ఇస్తానని ఆరోజు ప్రకటించానని తెలిపారం, .విద్యా నిధి ఏర్పాటు చేసిన సందర్భంగా లక్ష రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కి అందజేశామని, ఇచ్చిన మాట ప్రకారం తన నెల జీతం నుంచి ఒక లక్ష రూపాయల చెక్కును మహబూబ్ నగర్ విద్యా నిధికి జిల్లా కలెక్టర్ ని కలిసి అందజేసినట్లు ఆయన చెప్పారు. విద్యా నిధి అనేది మన మహబూబ్ నగర్ పిల్లల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వం విద్యాసంస్థల్లో చదివే పిల్లలకు ఈ మహబూబ్ నగర్ విద్యానిధి చాలా ఉపయోగపడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన వ్యాపారవేత్తలు, విద్యావంతులు, ఉద్యోగులు విద్యా నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజె బెనహర్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చడం హర్షనీయం

- జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ లింగం నాయక్
- ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



గోర్‌బోలి లంబాడ భాషను 8వ షెడ్యూల్లో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టడం హర్షనీయమని జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ లింగం నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివాసి కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు చేసు కున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి జూపల్లి కృష్ణారావు, బెల్లయ్య నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జిల్లా చైర్మన్ లింగం నాయక్ మాట్లా డుతూ దేశంలోని 11 రాష్ట్రాల్లో 15 కోట్ల మంది లంబాడి భాష మాట్లాడుతారని అన్నారు. హిందీ తర్వాత ఎక్కువగా మాట్లాడేది లంబాడి భాషయేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గోర్ బోలి లంబాడ భాషను 8వ షెడ్యూల్ చేర్చడాన్ని ధన్యవాదాలు తెలుపుతున్నాం. రాష్ట్రంలోని బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు ఈ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదం పొంది గోర్ బోలి లంబాడ భాషను 8వ షెడ్యూల్లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ రాములునాయక్, పట్టణ అధ్యక్షులు పాతావత్ రవి నాయక్, మాజీ జెడ్పీటీసీ చందర్ నాయక్, నాయకులు యాదగిరి నాయక్, రాంచందర్ నాయక్, గోవర్ధన్ నాయక్, దాక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జై బాపు జై భీం జై సంవిధాన్‌ను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్





జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబ్ నగర్ గ్రామీణ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎఐసిసి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జై బాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, సిజె బెనహర్, ఏర్పుల నాగరాజు, అజ్మత్ అలి, ఐఎన్టీయుసి రాములు యాదవ్,గోవింద్ యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, తులసి రాం నాయక్, మాధవ రెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ప్రశాంత్ , ఫయిాం, మన్యం కొండ నరేందర్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కిరణ్ , ప్రసాద్ ముదిరాజ్, రాంపూర్ గోపాల్, భరత్ కుమార్ రెడ్డి, బాలయ్య , రాంచందర్, పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌డెస్క్ : జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అనుమతితో, రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాక కార్యక్రమం,ఈ సమా వేశాన్ని ఏర్పాటు చేశారు. రాజపూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ ఈ సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలుతః కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఏఐసీసీ అధి నాయకత్వం, టీపీసీసీ పెద్దలు డీసీసీ ఆదేశాల మేరకు ప్రతిష్టా త్మకం గా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ సన్నాహక కార్యక్రమాలను, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి మెలసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా,అసెంబ్లీ మండల స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా మిత్రులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు వివిధ గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ముస్లింలకు రంజాన్ తోపా పంపిణీ

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



రంజాన్ మాసం పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలో, చోక్కంపేట్ గ్రామంలో, రంగారెడ్డి గూడలో శుక్రవారం నిరుపేద ముస్లిం కుటుంబాలకు చిరు కానుకగా బిఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చింఛోడ్ అభిమన్యు రెడ్డి తన సొంత నిధులతో రంజాన్ తోపా పంపిణీ చేశారు. పేదరికానికి కులం, మతం లేవని పేర్కొన్నారు. పేదలకు సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి దొరుకుతుందని ఆయన తెలిపారు. తదనంతరం ముస్లిం సోదర, సోదరీమణులకు యువనేత అభిమన్యు రెడ్డి ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉపసర్పంచ్లు, అభిమన్యు యువసేననాయకులు, అలాగే పలువురు నాయకులు,యూత్ వింగ్ నాయకులు, మైనార్టీ నాయకులు, పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలో ని గొండ్యాల గ్రామానికి చెందిన బోయిని బాలకిష్టయ్య 50పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం బోయిని బాలకిష్టయ్య గత 6నెలలుగా కిడ్నీస్టోన్ తో బాధపడుతున్నాడు. ఈయనకు జీవితం మీద విరక్తి చెంది ఈనెల 21న బహిర్గభూమికి వెళ్లి పురుగుల మందు తాగాడు.అది గమనించిన వారు చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రి కి తరలించారు చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయాడు. భార్య ఆశమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు

పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేత



నవతెలంగాణ - వనపర్తి

పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ తోఫా (కిట్స్)పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ ఖాదర్ పాష ఆధ్వర్యంలో తన నివాసంలో శుక్రవారంం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ రంజాన్ పండుగ తోఫా..(కిట్స్) పంపిణీ కార్యక్రమం విజయవంతం చేశామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి జేఏసీ ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్, సామాజిక నేత డాక్టర్ పోచ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి సమీ, జే.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు

నవతెలంగాణ - పెబ్బేరు



కస్తూర్బా పాఠశాలలో లోవోల్టేజ్ సమస్యను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరిష్కరించారు. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న లోవోల్టేజ్ సమస్యను తన జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థుల మధ్యలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి వేడుకలు జరుపుకున్న నేపథ్యంలో.ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా అట్టి సమస్య పై స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను ఆదేశించి నూతన ట్రాన్స్ఫారం మంజూరు చేయించారు.నిర్మాణ పనులు శుక్రవారం చేపట్టారు. తమ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని చెలిమిళ్ల కాంగ్రెస్ నాయకులు మాజీ డైరెక్టర్ రాములు, దూపం సర్వేష్,రాజగౌడ్, పరుశరామ్, సలీమ్, మైబుస్,బుల్లెట్ రాముడు, బిచుపల్లి గౌడ్, .మహేష్ మేస్త్రి, గ్రామస్తులు ప్రత్యేకంగా ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.

నేడే దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

మహాకవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ నందు శనివారం శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి వార్డు నుంచి 30 మంది ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు. తెలుగు భాష, సాహిత్యం, ఉద్యమ చరిత్రలో తనదైన ముద్ర వేసిన ఆయన జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి



- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు

నవతెలంగాణ - పెబ్బేరు

ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తేడా శ్రీరంగాపూర్ మండలం నాగసానిపల్లి గ్రామం ఉపాధి పని ప్రదేశము నందు వ్యవసాయ కూలీల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అనగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు ప్రతి మనిషికి వంద రోజుల పనిని కల్పించాలి కొలతలతో నిమిత్తం లేకుండా రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలి కొలతలనే కొనసాగించాలంటే రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలి అన్నారు. గతంలో మాదిరిగా పనిముట్లకు డబ్బులు ఇవ్వాలి, మంచినీళ్లకు డబ్బులు ఇవ్వాలి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు రోజువారీ గా ఇవ్వాలి, నీడనిచ్చే టెంట్లు ఇవ్వాలి, వయసు మీరిన కూలీలకు పని ప్రదేశానికి గ్రామపంచాయతీ టాక్టర్లను ఏర్పాటు చేయాలి అన్నారు. బంగారు ధరలు నిరంతరము పెంచుతున్న కేంద్ర ప్రభుత్వము, ఉపాధి పనులను నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం మా కూలి రేట్లు ఎందుకు పెంచదు ప్రజలు వాడుతున్న బంగారు రేట్లను తగ్గించాలి అని కూడా కూలీల నుంచి డిమాండ్ రావడం జరిగింది. రోజువారీగా ఉపాధి పని లో నూట అరవై రూపాయలు కూలి చేస్తున్న మాకు మరియు చట్టసభల ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నత ఉద్యోగులు ఒక్క రోజుకు వేల రూపాయలు వేతనము తీసుకుంటున్నవారికి ఒకే రకమైన బంగారు రేటు ఎందుకు ఉండాలని కూలీల నుంచి వచ్చిన ప్రశ్న. కాబట్టి పెరుగుతున్న బంగారు ధరలను సగానికి పైగా తగ్గించి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి సగం ధరకే బంగారు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులతోపాటు మండల కార్యదర్శి దేవన్న తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ రోడ్డు పనులను పర్యవేక్షణ



నవతెలంగాణ - పెబ్బేరు

విద్యార్థులకునిర్మాణంలో వున్న పెబ్బేరు - వనపర్తి ప్రధాన రోడ్డు డ్రైనేజి పనులను శుక్రవారం హైదరాబాద్ నుండి పెబ్బేరు కు వచ్చిన మున్సిపల్ శాఖ రాష్ట్ర అధికారుల బృందం స్వయంగా పనులను పర్యవేక్షణ చేశారు. నాణ్యత తో పనులను త్వరతగతిన పూర్తి చేయాలనీ, రోడ్డు కు అడ్డుగా వున్న నిర్మాణాలను తక్షణమే తొలగించి పనులను పూర్తి చేయాలని పెబ్బేరు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చిన్నారావు,ఈ విజయ్ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్, కాంట్రాక్టర్స్ దయాకర్ రెడ్డి, సత్యా నారాయణ, రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి

-పిఏసిఎస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి

నవతెలంగాణ ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల పీఏసిఎస్ ప్రధాన కార్యాలయం వీరరాఘపురంలో గలదు. ప్రధాన కార్యాలయం నందు శుక్రవారం మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు ఎరువులు విత్తనాలు సరఫరా చేయడం ఐదు గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న రకానికి భువన సాహితి వందల రూపాయలు ఇవ్వడం జరిగింది, కావున రైతులు రుణమాఫీలు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి తిరగల్ రెన్యువల్ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో రవికుమార్, ఎస్బిఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ లోకేష్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్లు కే కొండన్న, గొల్ల తిరుపతన్న ,గొల్ల కురుమన్న, ఎరుకలి హనుమంతు, కురువ బాలయ్య ,దేవేంద్రం, కుర్వ రాములు ,ఏ నరేందర్ రెడ్డి, లక్ష్మీదేవి , శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సాగు నీరందిస్తా: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు

నవతెలంగాణ పెబ్బేరు



సాగునీరు అందించి పంటలను కాపాడాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డికి పెబ్బేరు మండలంలోని పలుగ్రామాల రైతులు వినతిపత్రం అందించారు. శుక్రవారం పెబ్బేరు మండలం రాంపురం, వైశాఖపూర్, రంగాపూర్, రామన్నపేట,ఇతర గ్రామాల రైతులు రబీ సీజన్‌కు నీరు అందించి పంటలను కాపాడాలని హైదరాబాదులోని ప్రజా భవన్ వద్ద ప్రజావాణి కార్యక్రమంలో డాక్టర్ జిలేల చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా డీ-18, డీ-19, వరకు ఏప్రిల్ చివరి వారం వరకు నీటిని వదలాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ సంబంధిత జూరాల ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి నీరు అందిస్తామని ఎవరు అధైర్యపడవద్దని హామీని ఇచ్చారు.

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- రైతులపై పంజాబ్ పోలీసుల అణచివేత సరైనది కాదు
- కనీస మద్దతుల చట్టం చెయ్యాలి
- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్

నవ తెలంగాణ- వనపర్తి

రైతులపై పంజాబ్ పోలీసుల అణచివేత సరైనది కాదని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం డి జబ్బార్ ఖండించారు. తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలో రైతులపై పోలీసుల లాటి చార్జీ అక్రమ అరెస్టులకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎం) సమన్వయ కమిటీ పిలుపు మేరకు వనపర్తి మార్కెట్ కార్యాలయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా బిజెపి ప్రభుత్వం రైతుల పోరాట ఫలితంగా, కనీస మద్దతు ధరలు ఇస్తామని, రాతపూర్వకగ హామీ ఇచ్చి నేటికీ నెరవేరకపోవడంతో పంజాబ్లో రైతులు రెండు రోజులపాటు నిరసనలు తెలియజేస్తే పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులను అక్రమంగా అరెస్టు చేసి, లాఠీ చార్జ్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని. కేంద్ర



ప్రభుత్వం కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది. ఒక్క రైతు కూడా రుణమాఫీ చేయలేదు. ఇది కార్పొరేటులకు అనుకూలమైన ప్రభుత్వం, భగత్ సింగ్ పోరాట స్పూర్తితో పంజాబ్ రైతులు, పోరాటాలు నిర్వహిస్తున్న రైతులకు భారతదేశ వ్యాప్తంగా రైతులందరూ మద్దతు తెలుపాలని వారు పిలుపునిచ్చారు. లిఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, జిల్లా నాయకులు ఎం బాలస్వామి, రైతులు వెంకటయ్య, నాగయ్య, కృష్ణయ్య ,తిరుపతి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్ధన పై స్పందించిన ప్రభుత్వం

- టాక్స్ చెల్లింపుల్లో ఓటిఎస్ కు గ్రీన్ సిగ్నల్
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు

నవ తెలంగాణ- వనపర్తి

ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రసంగిస్తూ తెలంగాణకు సంబంధించి ఆస్తిపన్ను పై ప్రసంగించారు. ప్రజలకు భారం కలగకుండా బకాయి ఉన్న ఆస్తి పన్నును రాయితీ ఇవ్వాలని అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా మున్సిపాలిటీ ఆస్తి పన్నుపై 2024 -25 ఆర్థిక సంవత్సరం వన్ టైం సెటిల్మెంట్ పన్ను వడ్డీ బకాయిలో 90 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజలకు తెలిపారు. ఆస్తి పన్ను చివరి తేదీ మార్చ్ 31 వ తారీకు వరకు ఉంటుందని తెలిపారు. ఆస్తి పన్ను పై వడ్డీ బకాయిలు 90 శాతం రాయితీ కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి నియోజకవర్గం తరఫునుంచి వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు అభినందనీయం : కలెక్టర్



నవ తెలంగాణ వనపర్తి

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను శుక్రవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఏ ఎల్ డి ఎం సాయి, బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రతి మండలానికి స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ- వనపర్తి

మహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఒక స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏ.పి.యం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వయం ఉపాధి, సాధికారత కొరకు ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళా సంఘాలకు చెయుతనిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని వనపర్తి జిల్లాలోని ప్రతి మండలంలో స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఏ.పి.యం లను ఆదేశించారు. పెట్రోల్ బంక్, గోదాములు, రైస్ మిల్లు లేదా మరేదైనా వ్యాపారం మొదలు పెట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు వస్తె జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని అవసరమైతే శిక్షణ సైతం ఇప్పిస్తామని తెలియజేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అత్యధికంగా ఐకెపి వారికి కేటాయిస్తామని తెలియజేశారు కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా ఉండేందుకు ఏఈవోల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ఈ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఈసారి మంచి నాణ్యమైన గన్ని బ్యాగులు అందజేస్తామని తెలియజేశారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో చనిపోయిన వారి స్థానంలో జీవించి ఉన్న వారి భాగస్వామికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడంలో అలసత్వం వద్దని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 451 మంది మరణించిన వృద్ధాప్య పెన్షన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గ్రామం వారిగా వారి వివరాలు సేకరించి, మరణ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, భాగస్వామి బ్యాంక్ ఖాతా ఎంపీడీవో కార్యాలయంలో అందిస్తే ఏప్రిల్ 10 లోగా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని సూచించారు. వచ్చే విద్య సంవత్సరానికి పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు మహిళా సంఘాలకు ఆర్డరు ఇవ్వడం జరిగిందన్నారు. ఏ పాఠశాల విద్యార్థులకు ఎవరు బట్టలు కుట్టాలో మ్యాచింగ్ బ్యాచింగ్ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.జూన్ 2 లోగా కనీసం ఒక జత యూనిఫారం సిద్ధం అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్‌చార్జీ యాదయ్య పీడీ డిఆర్డిఏ ఉమాదేవి ,డీపీఎం అరుణ, ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామంలో గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న జీ వైష్ణవి శుక్రవారం మరణించారు.. ఈ విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి బర్లే కుటుంబాన్ని సందర్శించారు ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నీవాళ్ళు అర్పించారు. మృతుల కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యన్నా ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మహబూబ్‌నగర్ ఆస్పత్రి లో చికిత్స పొంది స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సత్యన్న ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ,మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం

తహసిల్దార్ అబ్రహం లింకన్ సూచన..

నవ తెలంగాణ - మదనాపురం



మదనాపురం మండలంలోని గోవింద హళ్లి గ్రామంలో సీజ్ చేసిన ఇసుకకు నేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తహసిల్దార్ అబ్రహం లింకన్ తెలిపారు.శుక్రవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ...ఈనెల 15వ తేదీన గోవింద హళ్లిలో ఎలాంటి అనుమతులు లేని దాదాపు 30 ట్రాక్టర్ల నిల్వ ఉంచిన ఇసుకను స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి,ఆర్ఐ రాజ ేశ్వరి ఆధ్వర్యంలో అధికారులు సీజ్ చేశారన్నారు.అట్టి ఇసుకకు నేడు తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా ఉన్నత అధికారుల సూచన మేరకు బహిరంగ వేలం వేస్తున్నట్లు వెల్లడించారు. క్యూబిక్ మీటర్ కు 600 రూపాయల చొప్పున ఒక ఇసుక ట్రాక్టర్ 1800 రూపాయల ధరను ని ర్ణ యి ం చి న ట్లు సూచించారు.ఎవరైతే అధిక రేటుకు దక్కించుకుంటారో వారికి ఇసుకను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇసుక కావాల్సినవారు బహిరంగ వేలంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నీటిని సక్రమంగా సరఫరా చేయాలని వినతి

నవతెలంగాణ -ఆత్మకూర్

అమరచింత మున్సిపల్ కేంద్రంలో మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మిషన్ భగీరథ సూపరింటెంట్ ఇంజనీర్ వెంకటరమణకి వినతి పత్రం ఇచ్చారు.. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ. అమరచింత మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై సర్వే నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ప్రజలు మంచినీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం మా దృష్టికి తీసుకు వచ్చారు. అయితే ప్రభుత్వం వారు అమరచింత మున్సిపాలిటీలో ఇంటింటికి మున్సిపాలిటీ ద్వారా మిషన్ భగీరథ నీటిని అందిస్తామని ఇచ్చిన హామీ అమలు కావడం లేదు. పట్టణంలోని కొన్ని వార్డులలో 30నిమిషాలకంటే ఎక్కువ నీటి సరఫరా జరుగకపోవడంతో ప్రజలకు నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు పట్టణంలో బోర్ల అంతంత మాత్రంగానే ఉంది. రామన్పడు ప్రాజెక్టు ఎర్రగట్టు నుండి నీటి సరఫరా ఆత్మకూర్, ఖానాపురం, సింగంపేట, మస్తీపురం గ్రామాలకు కూడా సరఫరా జరుగడం వల్ల అసురచింత మున్సిపాలిటీ నీటి సమస్య ఏర్పడుతుందన్న విషయాన్ని



మేము మా సర్వేలో గుర్తించాము. కనుక అమరచింత మున్సిపాలిటీ జనాభా 20 వేలకు పైగా ఉంది. మిషన్ భగీరథ నీరు ప్రజలకు రెగ్యులర్గా అందడం లేదు. చీటికి మాటికి పైప్లైన్ల మరమ్మత్తులు చేపట్టడం వల్ల నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. కాబట్టి తమరు ప్రత్యేకంగా చొరవ తీసుకుని భగత్ సింగ్ విగ్రహం పక్కన పాత వాటర్ సంప్ హౌజ్ ఉంది దానిని మరమ్మత్తు చేసి నీటిని నింపి ప్రజలకు ఏర్పడుతున్న నీటి ఎద్దడిని తీర్చాలని అమరచింతలోని అన్ని వార్డుల ప్రజల తరుపున తమరికి విజ్ఞప్తి చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జిఎస్ గోపి, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే

నవతెలంగాణ వనపర్తి



వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిపై అహర్నిశలు ఆలోచిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు. శాసనసభలో అభివృద్ధి అంశాలపై ఎమ్మెల్యే గురువారం మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి మండలం వీరాయపల్లిలోని వేరుశనగ పరిశోధన కేంద్రానికి స్థలం కేటాయించబడి ఉందని పరిశోధన కేంద్ర నిర్మాణాన్ని వెంటనే పరిశించాలని ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. రేవల్లి, ఏదుల, శ్రీరంగాపురం మండలాలలోని, ఎం ఆర్ ఓ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని ఈ కార్యాలయాలకు సొంత భవనాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా విద్యాపర్తిగా పేరొందిన వనపర్తి నియోజక వర్గం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థనకు స్పందించిన సంబంధిత శాఖ మాత్యులు వెంటనే వాటి మంజూరుకి కృషి చేస్తామని పేర్కొనడం గమనార్హం.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 29, 2025 | www.navatelangana.com

ఐకేపీ వీవోఏలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్భంధం ఆపాలి

- ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్



నవతెలంగాణ-కొల్లాపూర్

ఐకేపీ వీవోఏలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం ఆపాలని ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని జగ్జీవన్ రావు విగ్రహం దగ్గర రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఐకేపీ వీవోఏలు చేపట్టారు. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రూ.20వేల వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఐకేపీ వీవోఏల సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడితే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు ఉపయోగించి నిర్బంధించిందని, ఇలాంటి నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుంటే ప్రభుత్వంపైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఐకేపీ వీవోఎల పోరాటాలలో భాగస్వామ్యమయ్యిందన్నారు. ప్రస్తుతం మాట మారుస్తూ పట్టించుకోవడంలేదని, పనిభారం పెరిగిందని ఉద్యోగ భద్రత లేదని ప్రమోషన్స్ లేవని సమస్యలతో సతమతమవుతున్న ఐకేపీ వీవోఏలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐకేపీ వీవోఏల జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, కొల్లాపూర్ మండల అధ్యక్షురాలు లక్ష్మి, పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు జగన్, కోడేరు మండల అధ్యక్షులు నరసింహ, పెంట్లవెల్లి అధ్యక్షులు ఈశ్వరమ్మ, అలివేల, బాలకృష్ణ, రాము, బద్రి, అర్జునయ్య, మాధవినాలుగు మండలాల ఐకేపీ వివోఏలు పాల్గొన్నారు.

నమూనా ఇందిరమ్మ ఇల్లుకు స్లాబ్



నవతెలంగాణ-చారకొండ

పేద, మధ్య తరగతి ప్రజల సొం తింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతీ మండలానికి ఒక ఇంటి నమూనా నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఇంది రమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా మండల కేంద్రంలో రైతు వేదిక ఆవరణలో ఈ నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టారు. అందులో భాగంగా మోడల్ హౌస్‌కి స్లాబ్ వేశారు. కార్యక్రమంలో మండలానికి చెందిన నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకటయ్య, మండల అధ్యక్షులు జమ్మికింది బాల్ రాం, హౌసింగ్ డీఈ ఆనంద్, వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి అంజయ్య, జేసీబీ వెంకటయ్య, నరసింహ రెడ్డి, కుకుడాల శ్రీను, వెంకటేష్, శివ పాల్గొన్నారు.

ఎంఎస్ఎన్ పాఠశాల విద్యార్థులకు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఐఐటీ ఫౌండేషన్ ఆన్‌లైన్ పరీక్షలో అచ్చంపేట పట్టణంలోని ఎంఎస్ఎన్ పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారు. పాఠశాల యాజమాన్యం చైర్మెన్ సీఎం రెడ్డి ఐఐటీ విద్యార్థులకు శాలువతో సన్మానించి, అభినందించారు. విద్యా సంవత్సరంలో పాఠశాలలో 6 నుంచి 9వ వతరగతి వరకు ప్రవేశ పెట్టిన ఐఐటీ విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటయ్య, మన్సూర్, సాయిరాం, ఉపాధ్యాయులున్నారు.

బిల్లులు చెల్లించాలని పోస్ట్ కార్డుతో విజ్ఞప్తి



నవతెలంగాణ-కల్వకుర్తి

గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టారు. మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు, జిల్లెల మాజీ సర్పంచ్ ఎనుముల జంగయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్‌లో పోస్ట్ కార్డ్‌పై పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాసి సీఎం రేవంత్ రెడ్డికి అందేలా సచివాలయానికి పోస్ట్ చేశారు. మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచ్‌ల కాలవ్యవధిలో చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని కోరుతూ పోస్ట్ కార్డ్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి చేరేలా పోస్టుమాన్‌కు కార్డులను అందజేశారు. అందించిన వారిలో మాజీ సర్పంచ్‌లు అంజి యాదవ్, యాదగిరి, శేఖర్, బాలు తదితరులున్నారు.

వక్ఫ్‌బోర్డు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే వక్ఫ్ బోర్డు రద్దు నిర్ణయ కార్యక్రమాన్ని విరమించుకోవాలని శుక్రవారం కోడేరు మండల కేంద్రంలోని స్థానిక మస్జిదులో ముస్లిం సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలన్నారు. వక్ఫ్ బోర్డు రద్దు నిర్ణయంతో పలు సమస్యలు తలెత్తుతాయని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, నిరంజన్, కాజా, మక్బుల్ పాషా, బాబు, మాసూమ్, ఉమర్ పాషా తదితరులున్నారు.

అక్రమంగా ఇసుక తరలింపు



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలంలో అక్రమ ఇసుక రవాణా ఆగటం లేదు మొన్నటి వరకు రెవెన్యూ శాఖ అనుమతుల ద్వారా ఆన్‌లైన్ విధానంతో కొనసాగింది. ప్రస్తుతం రెవెన్యూ శాఖ నుంచి ఎలాంటి పర్మిషన్ లేవు. ట్రాక్టర్ల ఇసుక రవాణాకు అడ్డుకట్టపడి నిశ్శబ్దంగా మారిన కొన్ని రోజుల తర్వాతనే మళ్లీ దొడ్డిదారిలో ఇసుక అక్రమార్కులు ఎలాంటి పర్మిషన్లు లేకుండా సీసీ రోడ్ల పేరుతో శుక్రవారం తాడూరు గ్రామం మీదుగా అచ్చంపేటకు అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. ఇందులో రెవెన్యూ, పోలీసుల ప్రమేయం కూడా లేకుండా ఇసుక తరలింపు కొనసాగుతుందని స్పష్టమవుతుంది. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ఇసుక మాఫియాపై రెవెన్యూ, పోలీసు అధికారులు నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు.

రవికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఉప్పునుంతల : మండల పరిధిలోని లతీపూర్ గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ రవి కొన్ని రోజుల క్రితం శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రోడ్డు ప్రమాదం లో తలకు బలమైన గాయాలతో ఉన్న రవిని శుక్రవారం వారి ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యంతో ఉండాలని, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు, సర్పంచుల సంఘం మాజీ ప్రెసిడెంట్ బాలునాయక్, లతీపూర్ మాజీ సర్పంచ్ మల్లేష్ పాల్గొన్నారు.

సమాన పనికి.. సమాన వేతనం..

- అడిషనల్ డీఆర్డీఓ రాజేశ్వరి
- నర్సరీలను జాగ్రత్తగా చూసుకోవాలి



నవతెలంగాణ-ఊరుకొండ

జాతీయ ఉపాధి హామీ పథల్లో భాగంగా పనిచేస్తున్న ఉపాధి కూలీలకు సమాన పనికి.. సమానంగా వేతనం చెల్లించాలని.. గ్రామాల్లోని నర్సరీలను మొక్కలు పాడిపోకుండా జాగ్రత్తగా చూసుకోవాలని అడిషనల్ డిఆర్డిఓ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో చెరువు పూడికతీత పనులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం క్రింద ఆడ, మగా ఇద్దరికీ సమానంగా కూలీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజు కొలతల ప్రకారం పనిచేస్తే దినసరి కూలీ రూ.300 వచ్చే అవకాశం ఉందని, పనికి వచ్చిన ప్రతి ఒక్కరు ఖచ్చితంగా హాజరు వేయించుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఉపాధి హామీ పనులపై కూలీలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గల నర్సరీని సందర్శించి, నర్సరీలోని మొక్కలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, ఎంపీఓ లక్ష్మణ్, ఏపీవో నర్సింహ, పంచాయతీ కార్యదర్శి రోజా, టీఏ.వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పంజాబు రైతాంగంపై అదేవిధంగా భారతదేశ వ్యాప్తంగా రైతాంగంపై బీజేపీ అణచివేత, నిర్బంధానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్ ఎం.శ్రీనివాసులు పిలు పునిచ్చారు. శుక్రవారం దేశవ్యాప్తంగా, జిల్లా కేంద్రాలలో పంజాబ్ రైతులపై బీజేపీ అణచివేత నిర్బంధానికి వ్యతిరేకంగా జిల్లా కేంద్రాలలో నిరసన తెలుపాలనే పిలుపులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంజాబ్ ముఖ్యమంత్రి భగవాన్ సింగ్‌మాన్ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు జగ్జీత్ సింగ్ దల్లెవాల్ శ్రీవాన్ సింగ్, 300 మంది రైతు నాయకులను, రైతులను అరెస్టు చేసి జైల్లో పెట్టారని, వెంటనే కనౌరి, శంభు సరిహద్దుల్లో రైతు నిరసన శిబిరాలను బుల్డోజర్లతో తొలగించేసారని, ట్రాక్టర్లు, ట్రక్కులు వాటిని సైతం బలవంతంగా అక్కడి నుంచి తొలగించి రైతులపై నిర్బంధం ప్రయోగిస్తున్నారన్నారు. వెంటనే నిర్బంధం ఆపాలని డిమాండ్ చేశారు. 2025 మార్చి 3, 4 తేదీల్లో పంజాబ్ అంతట అణిచివేత కొనసాగిందని, మార్చి 5 నుంచి చండీగఢ్ అంతట ఎస్‌కేఎం ప్రకటించిన ప్రదర్శన వారం రోజుల ధర్నాలు అడ్డుకోవడానికి బల్బీర్ సింగ్ రాజ్వాల్, వృద్ధ సింగ్, మానస వంటి నాయకులుతో పాటు 800 మంది ఎస్‌కేఎం నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేసి అక్రమంగా జైల్లో నిర్బంధించారని ఇంతటి నిర్బంధాన్ని భారతదేశం అంతటా ఖండించాలని పిలుపునిచ్చారు. చాలా కాలంగా దేశవ్యాప్తంగా రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నందున వెంటనే రైతాంగానికి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్‌లో చట్టం చేయాల్సింది పోయి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంభిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగానికి మద్దతు ధరల చట్టంతోపాటు రుణ విమోచన కమిషన్ ఏర్పాటు, దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి అన్ని రకాల అప్పులను ఏకకాలంలో మాఫీ చేయాలన్నారు. పంటల బీమా పథకం రైతులకు అనుకూలంగా మార్చుతామని విద్యుత్ సవరణ చట్టాన్ని రైతు సంఘాలతో చర్చించకుండా పార్లమెంట్‌లో పెట్టమని రైతు సంఘాలకు హామీ ఇచ్చి చాలా కాలమవుతున్నా ఆ హామీలను అమలు చేయకుండా రైతులపై తీవ్రమైన అణచివేత ప్రయోగిస్తుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమైక్యంగా ఉద్యమించి పోరాడుతామని హెచ్చరించారు. రైతాంగ సమస్యలు పరిష్కారం చేయడానికి దేశ వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేయడానికి డబ్బులు లేవంటూనే కొద్ది మంది పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులకు 16 లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. ఆయన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి రైతు సంఘాలకు రాతపూర్వ కంగా ఇచ్చినటువంటి హామీలు అమలు చేసేంతవరకు రైతు సంఘాలను ఇతర సంఘాలను కలుపుకొని ఐక్యంగా పోరాడుతామన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సి.బాల్ రెడ్డి, చెన్నయ్య, శివరాం, గుండెల వెంకటయ్య, చౌట సాలయ్య రైతులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల తనిఖీ





నవతెలంగాణ-వంగూరు/ చారకొండ

వంగూరు, చారకొండ మండలాల్లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, శుక్రవారం జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షను కూడా జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు డీఈఓ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 60 పరీక్ష కేంద్రాలలో 10,584 మంది విద్యార్థులకు గాను 10,556మంది విద్యార్థులు హాజరయ్యారు. 28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఉదయం 8గంటలకు చారకొండ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంట్ అధికారులతో పరీక్షల నిర్వహణపై సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్లు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల్లోని రూములను సందర్శించి సిబ్బందికి రోజువారి సూచనలు అందించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లను అనుమతించరాదని ఆయన స్పష్టం చేశారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, జిల్లాలో మిగిలిన రెండు పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం చారకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఆయా మండలాల మండల విద్యాధికారులు ఉన్నారు.

మంత్రి పదవి రేసులో ఎమ్మెల్యే కసిరెడ్డి..!



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

విద్యాసంస్థల అధినేతగా ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిన కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం రాజకీయాలలోకి ప్రవేశించి 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ దక్కించుకొని ఎమ్మెల్యేగా సంచలన విజయం సాధించారు. ఆయన నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుండడంతో ఆయన సేవలను పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం. కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ విస్తరణ కోసం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఆయన పేరు తెరపైకి వచ్చింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఒక్క జూపల్లి కృష్ణారావు మాత్రమే మంత్రివర్గంలో కొనసాగుతున్నారు. నల్లగొండ, ఖమ్మం జిల్లాల నుంచి ఇద్దరు ముగ్గురు చొప్పున మంత్రులు కొనసాగుతున్నారు. ఉమ్మడి జిల్లాకు మరో రెండు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నందున కసిరెడ్డి నారాయణరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని స్థానిక నేతల నుంచి అధిష్టా నంపై ఒత్తిడి పెరిగినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు పనిచేసిన ఆయనకు అన్ని విషయాలలో అపార అనుభవం ఉంది. ముఖ్యంగా సమాజానికి ఏదో ఒకటి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ ఉండడం ఆయనకు కలిసి వచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తుంది. బీసీ కోటాలో వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దక్కితే, మరో మంత్రి పదవి కసిరెడ్డికి దక్కే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. విద్యాసంస్థల అధినేతగా అపార అనుభవం కలిగిన ఎమ్మెల్యే కసిరెడ్డికి విద్యాశాఖ మంత్రి ఇవ్వాలని నియోజకవర్గాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిష్టా నంపై ఒత్తిడి చేస్తున్నట్లు సమాచారం. కల్వకుర్తి నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కావడంతో ఈ ప్రాంతానికి సముచిత స్థానం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. మంత్రి పదవి దక్కితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. రెండు, మూడు రోజుల్లో మంత్రుల పేర్లు ప్రకటించే అవకాశం ఉన్నందున కసిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా వనమహోత్సవం

తిమ్మాజిపేట : మండల కేంద్రంలో శుక్రవారం గ్రామస్తులు ఘనంగా వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విడివిడిగా తమ వ్యవసాయ పొలాలకు వెళ్లి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా తమ గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. కొత్త బట్టలు ధరించి పిల్లాపాపలతో కలిసి వ్యవసాయ పొలాలకు వెళ్లి అక్కడే వంటలు చేసుకుని కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనం చేశారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకున్న అగ్రకులాలు



నవతెలంగాణ-ఉప్పునుంతల

అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి అగ్రకుల నేతలు అడ్డుపడుతూ కులవివక్ష చూపుతున్నారని దళిత యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని కొరటికల్ గ్రామంలోని యువకులు తెలుగు నూతన సంవత్సర సందర్భంగా రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని తమ గ్రామంలో ఏర్పాటు చేయాలని యువకులు నిర్ణయించి గ్రామంలోని ప్రధాన కూడలి అయిన గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేయాలనీ నిర్ణయించి ముగ్గుపోసి జేసీబీ సహాయతో పనులు మొదలు పెడుతుంటే వద్దని అగ్రకుల నేతలు అడ్డుకున్నారని గ్రామ దళిత యువకులు వాపోయారు. పంచాయతీ కార్యదర్శిపై వత్తిడి చేసి ఎలాంటి పర్మిషన్ లేకుండా విగ్రహం పెట్టొరదని సూచించారు. పనులు నిలిపేసి వెంటనే మండల కేంద్రానికి చేరుకొని స్థానిక ఎంపీడీఓ మోహన్ లాల్‌ను కలిసి మాకు విగ్రహ నిర్మాణం చేపట్టడానికి అవకాశం కల్పించాలని వినతిపత్రం అందజేస్తే జిల్లా కలెక్టర్‌ను కలిసి పర్మిషన్ తీసుకోవాలని ఆయన సూచించడంతో చేసేదేమిలేక తిరిగి వచ్చినట్లు వారు తెలిపారు. త్వరలోనే కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి ఖచ్చితంగా అక్కడే విగ్రహ నిర్మాణం చెప్పాడుతామని యువకులు తెలిపారు. అన్ని గ్రామాల్లో ప్రధాన చౌరస్తాల్లోనే విగ్రహాల నిర్మాణం చేపట్టారాని మా గ్రామానికే ఈ కులవివక్ష ఎందుకని వారు ప్రశ్నించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్రనే అని వారు ఆరోపించారు. కార్యక్రమంలో కొరటికల్ గ్రామ దళిత యువకులు ప్రకాష్, ఆనంద్, డిలీఫ్, సందీప్, గణేష్, అనిల్, సాయితేజ పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.బాలస్వామి



నవతెలంగాణ-చారకొండ

మండల కేంద్రంలో జాతీయ 167 బైపాస్ రోడ్డుకు 29 మంది ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బి.బాలస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పేదల పక్షాన దశలవారీగా కార్యక్రమాలు చేపట్టింది. ప్రభుత్వం స్పందించని పక్షంలో 14 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా ప్రభుత్వం దిగివచ్చి బాధితులకు 15 రోజులలో ఇంటి స్థలం కేటాయించి ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ నేటికీ కూడా ఇచ్చిన హామీని నెరవేర్చలేదని శుక్రవారం చారగొండ మండల కేంద్రంలోని, బాధితులకు ఇంటి స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని చారకొండ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. మళ్లీ కూడా బాధితులకు స్థలం కేటాయించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తే స్వయంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పేదల పక్షాన ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకోవడానికి కూడా వెనకాడమనీ ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో కంబాలపల్లి మధు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, నిర్వాసితుల పోరాట కమిటీ అధ్యక్షులు గ్యార రాజు, బాల్నారి, చిట్టెమ్మ, కవిత ,రజిత, ముత్యాలు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కొత్త పథకాలతో మోసాలకు కుట్ర

- బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు కొత్త పథకాలను ప్రవేశపెట్టేందుకు కుట్రలు చేస్తుందని బీఆర్ఎస్ యువనేత డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి విరుచుక పడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి సంవత్సరంనర అవుతున్న ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. యువజన డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ప్రభుత్వ హామీలను ప్రకట నలకే పరిమితమయ్యాయని రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని, మహిళలకు పోటీలు ఎక్కడ పోయాయని ప్రశ్నించారు. యువ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ప్రతి ఒక్కరికి పది లక్షల రుణాల ను చెల్లించాలని జాబు క్యాలెండర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై నియోజకవర్గంలో కొనసాగుతున్న అప్రజాస్వామిక పాలనపై పోరాటాలకు వెనుకడుగు వేసేది లేదన్నారు. సమావేశంలో అర్థం రవి, లక్ష్మయ్య, సుల్తాన్, విష్ణు, దామోదర్, భీముడు, అహ్మద్, అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ : మండల పరిధిలోని మర్రిగుంత తండాలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శుక్రవారం కుప్పగండ్ల మాజీ సర్పంచ్, సింగల్ విండో డైరెక్టర్ మోక్తాల శేఖర్ రూ.10 వేలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు చందులాల్, చందర్, గోపినాయక్, బొజ్జనాయక్, జయేందర్, పంతు, రామ్ సింగ్, రవి, మణిపాల్, తావూరియా నాయక్, తండవాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా పరిషత్ కార్యాలయ డిప్యూటీ సీఈవో జ్యోతి పదవీ విరమణ కార్యక్రమం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ సీఈవో జ్యోతి జిల్లాకు అందించిన సేవలను గుర్తు చేశారు. ప్రతీ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, ఉద్యోగ పరంగా మనం ప్రజలకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు. జ్యోతితో కలిసి తాను గత 8 నెలల నుంచి పనిచేశానని, అయితే తాను ఇక్కడికి వచ్చిన కొత్తలో డీఆర్డీఏ, డీపీఓ, జెడ్పీ సీఈవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆయా ఇన్చార్జి బాధ్యతలను జ్యోతి సమర్థవంతంగా నిర్వహించిందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ గా కూడా ఆమె ఎంతో నిబద్ధతతో పని చేసినట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబానికి కూడా సమయం ఇవ్వాలని సూచించారు. ఎప్పుడూ ఇక్కడికి వచ్చినా కలిసి వెళ్లాలని చెప్పారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి వచ్చిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గద్వాలలో తాము విద్యాభ్యాసం చేసే బాల్య దశలో జ్యోతి తో ఉన్న సన్నిహిత్యాన్ని గుర్తు చేశారు. జ్యోతి తన కంటే ఒక సంవత్సరం సీనియర్ అని, అప్పట్లోనే ఆమె ఎంతో ధైర్యశాలి అని తెలిపారు. ఎంతో కష్టపడి ఆమె జెడ్పీ సీఈవో స్థాయికి వెళ్లిందని అన్నారు. ఇంతకుముందు గద్వాలలోనే పని చేయాలని తాను జ్యోతి అక్కను కోరినా నారాయణ పేటను ఎంచుకొని ఇక్కడికి వచ్చిందని అన్నారు. అంతకుముందు పలువురు జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవో లు, పంచాయతీ కార్యదర్శులు విధి నిర్వహణలో డిప్యూటీ సీఈవో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో ఆమె చూపిన నిబద్ధత, చిత్తశుద్ధిని వారంతా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, బండారు భాస్కర్, కలెక్టరేట్ ఏవో జయసుధ, జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి , డీఆర్డీఓ మొగులప్ప,సీపీఓ యోగానంద్, డీఏవో జాన్ సుధాకర్, పీఆర్ ఈఈ హీర్యా నాయక్, డీఈఓ గోవిందరాజులు, డీఎల్పీఓ సుధాకర్ రెడ్డి, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, డీపీఆర్ఓ ఎం ఏ. రషీద్, బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్, సాంఘిక సంక్షేమ అధికారి ఉమా పతి, ఎంపీడీవోలు, కలెక్టరేట్లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జవాన్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ - క్రిష్టా

కృష్ణ మండలంలోని ఖాన్‌దొడ్డి గ్రామానికి చెందిన రమేష్ ఆర్మీ అగ్ని వీర్ జవాన్‌గా ఎంపిక కావడంతో ఆయనను ఘనంగా సత్కరించారు. గురువారం గ్రామస్తులు, గ్రామ నాయకులు ఆర్మీ జవాన్‌కు, ఆయన తల్లిదండ్రులు ఎర్ర తాయప్ప నర్సమ్మ కు ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామం నుంచి ఆర్మీలో మొదటి జవాన్‌గా ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. యువకులు రమేష్‌ను ఆదర్శంగా తీసుకొని, మంచి చదువులు చదివి కన్న తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురులందరికీ గ్రామానికి మంచి పేరును తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేకర్ గౌడ్, సీనియర్లు, చంద్రశేఖర్, కృష్ణయ్య, జీ. శ్రీనివాసులు, కుర్వ బాలరాజు, రాజు, ఆంజనేయులు, తాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.51,116ల విరాళం



మహబూబ్‌నగర్‌డెస్క్ : మాగనూరు మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కళ్యాణ మండపంకు రూ. 51,116ల విరాళంను దేవాలయ కమిటీ సభ్యు లకు శుక్రవారం అందజేశారు. మాగనూరు మండల కేంద్రానికి చెందిన కంసాలి బ్రహ్మయ్య చారి తనయుడు సువర్ణ వెంకటేష్‌చారీ దంపతులు రూ. 51,116ల విరాళం లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

• యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్‌సర్ఫరాజ్

నవతెలంగాణ - క్రిష్టా



మండలంలోని యువతీ, యువకులు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుందని అన్నారు. అర్హత కల్గిన యువతీ, యువకులు ఏప్రిల్ 5 లోపు ఆన్‌లైన్ సెంటర్లో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల యువకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

వాటర్ ప్లాంట్ పున:నిర్మిస్తాం.

• టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

నవ తెలంగాణ - వెల్దండ

మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో గ్రామ ప్రజల తాగునీటి సౌకర్యార్థం నిర్మిం చిన వాటర్ ప్లాంట్ పునర్ని స్తామని టాస్క్ సీఓఓ , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం చౌదర్ పల్లి గ్రామస్తులు గ్రామంలో చెడిపోయిన వాటర్ ప్లాంట్ మరమ్మత్ పనులు చేపట్టాలని కోరగా రూ. 70 వేలువెచ్చించి వాటర్ ప్లాంట్ మిషన్స్ ను మరమ్మతులు చేయంచడానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డి మాట్లా డుతూ.. ఈ సమస్యే కాదు గ్రామానికి ఏ అవస రం ఉన్నా ఏ సమస్య ఉన్నా వాటి పరిష్కారానికి తన వంతుగా సహ కారం అంది స్తానని అభయ మిచ్చారు. గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తానని , గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో నాయకులు వెంక టయ్య , చంద్రశేఖర్ , కొండల్ యాదవ్, మల్ల య్య , బాల రాజు ,శ్రీశైలం, ప్రతాప్ రెడ్డి , రంజాన్ , రామదాసు, స్వాములు ఉన్నారు.



చేనేత కార్మికులకు.. డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన



నవ తెలంగాణ - నారాయణపేట

హైదరాబాదు నుంచి శుక్రవారం చేనేత జౌళి శాఖ అధికారి దీప్తి వారి టీమ్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం లో డిజిటల్ మార్కెటింగ్ పై చేనేత కార్మికులకు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు, మాస్టర్ వీవర్లకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. డిజిటల్ మార్కెటింగ్‌లో సేల్స్ ఏవిధంగా చేయాలో హైదరాబాద్ నుంచి వచ్చినటు వంటి టీం చేనేత జౌళి శాఖ అధికారి దీప్తి క్లుప్తంగా వివరించారు . ఈ కార్యక్రమంలో ఇందుమతి జెడీ, పద్మ ఆర్.డీ.డీ, హైదరాబాద్, రతన్ కుమార్ ఓ.ఎస్.డీ , టెస్కో వారి టీం, సహాయ సంచాలకు, చేనేత , జౌళి శాఖ, నారాయణపేట, రాజేష్ సహాయ అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి గిట్టుబాటు ధర చెల్లించాలి

• సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

నవతెలంగాణ - నారాయణపేట

కేంద్ర ప్రభుత్వ బలగాలు, పంజాబ్ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపిన రైతు నాయకులను విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాత పూర్వక హామీలు అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం బిల్లును రద్దు చేయాలని తదితర డిమాండ్‌లతో సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకటరామిరెడ్డి, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్క రించాలని ఉద్యమిస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులతో కేంద్ర ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వం ఒకపక్క చర్చలు జరుపుతూ మరోపక్క అరెస్టులు చేసి జైలుకు పంపడం, కనౌరి, శంభు బార్డర్లో ఉద్యమ స్థావరాలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్యకమని దీన్ని దేశంలోని రైతాంగం ప్రజాస్వామిక వాదులు బుద్ధి జీవులు ఖండిం చాలన్నారు. భారతదేశంలో ఆహార ఉత్పత్తులను ఉత్పత్తి చేసి దేశానికి అన్న ఆహారాలు అందించి కడుపు నింపుతున్న రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి గ్యారెంటీ చట్టం చేయాలని పోరాడుతున్న రైతు నాయకులను జగ్జీత్ సింగ్ దల్లేవాల్, సర్వాన్ సింగ్ పందేర్ లతోపాట పంజాబ్ లోని మొహాలీలో అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో చండీగఢ్ లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ భవనంలో వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తో పాటు పంజాబ్ మంత్రులు, రైతుల డిమాండ్ల సాధన కోసం ముందుండి పోరాడుతున్న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు 28 మంది రైతు నేతల బృందం కలిసి ఢిల్లీ రైతాంగ ఉద్యమ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు రాత పూర్వకంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని,మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, రుణ విముక్తి చట్టం చేసి



అమలు చేయాలని, ఢిల్లీ ఉద్యమ సందర్భంగా అమరులైన రైతు కుటుంబాలను ఆదుకోవాలని తదితర రైతు డిమాండ్లపై చర్చించడం జరిగింది . ఇట్టి చర్చ పరి పూర్తి కాకపోవడంతో మరో దఫా చర్చలకు మే 4వ తేదీన వాయిదా వేసుకోవడం జరిగింది. అనంతరం తిరిగి వెళుతున్న రైతు సంఘ నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్, సర్వర్ సింగ్ పందేర్ తో పాటు మరికొందరు రైతు నేతలను పంజాబ్ లోని మొహాలీలో పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఈ కార్యక్రమంలో తెలంగాణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయూకేఎస్) సహాయ కార్యదర్శి నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు అశోక్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, చెన్నప్ప, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి, నాయకులు జోషిపిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

మాగనూరు ఫుడ్‌పాయిజన్‌కు కారణం మాజీ ఎమ్మెల్యే

• మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - మక్తల్

మాగనూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనపై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి విమర్శలు చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామని మక్తల్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మాగనూర్ ఫుడ్‌పాయిజన్ ఘటనకు మూల కారణం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అని, గత ప్రభుత్వ హయాంలోనే ఫుడ్‌పాయిజనింగ్ జరిగినా అప్పుడే వంట కాంట్రాక్ట్ వ్యక్తులపై చర్యలు తీసు కోలేదని, యువ జన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అప్పుడే సదరు కాంట్రాక్టర్‌ను తొలగించాలని నిరసన తెలిపినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అప్పుడే చర్యలు తీసుకుని ఉంటే మరోసారి ఫుడ్ పాయిజనింగ్ పునరా వృతమయ్యేది కాదని అన్నారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆగమేఘాల మీద స్పందించి విద్యార్థులను ఆసుపత్రికి తరలించి సరైన చికిత్స అందించారని, ఈ ఘటనను రాజ కీయం చేయడం మానుకోవాలని సూచించారు. ఇక అభివృద్ధి విషయానికి వస్తే గత 20 ఏళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి జరుగనందునే... స్థానికుడైన వాకిటి శ్రీహరిని ప్రజలు ఎమ్మెల్యేగా పట్టం కట్టారని అన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధి కేవలం కాగితాలకే పరిమితమైందని, వారి హయాంలో ఎందుకు సంగంబండ బండరాయి పగలగొట్టలేదని, వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని, మక్తల్‌లో కోర్టు ఎందుకు ప్రారంభం కాలేక పోయిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాగితాలకే పరిమితమైన అభివృద్ధిని తాము పట్టాలెక్కిస్తున్నామని, గత ప్రభుత్వంలో చేసినట్టుగా కేవలం శంకుస్థాపనకే పరిమితం



కాబోమని, అన్నిటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా వారికి నర్వలో జూనియర్ కాలేజ్ ప్రారంభించాలని ఎందుకు అనిపించలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నర్వ జూనియర్ కాలేజీ అనుమ తులు వచ్చి త్వరలో ప్రారంభం కానుందన్నారు. డయాలసిస్ సెంటర్ సైతం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియో జకవర్గాల్లో అందుబాటులోకి వచ్చినా.. మక్తల్‌లో మాత్రం ఏర్పాటు కాలేదని, కాంగ్రెస్ పాలనలోనే మక్తల్‌లో డయాలసిస్ సెంటర్‌ను ప్రారంభించుకున్నామని, ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటులో జాప్యం జరిగిందని, కేవలం 15 రోజుల్లో అన్ని పూర్తి చేసి డయాలసిస్ సెంటర్ సేవలను మక్తల్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. మాగనూరు మండలం అచ్చంపేట, కృష్ణ మండలం గురజాల్ ఇలాంటి ఎన్నో గ్రామాలకు గత 20 ఏళ్లలో కనీసం బీటీ రోడ్లు వేయలేకపోయారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయా గ్రామాలకు బీటీ రోడ్లు అనుమతులు వచ్చి వారికి రవాణా సౌకర్యం సాలభ్యం గా మారుతోందని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన నిలువురాళ్లకు యునెస్కో గుర్తింపు దిశగా మంత్రి జూపల్లిని తీసుకు వచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చర్యలు చేపడుతున్నారని ప్రశంసించారు. త్వరలోనే అన్ని మండలాలకు సబ్ స్టేషన్లు మంజూరు కానున్నాయని, ఎంతో కాలం నుంచి పెండింగ్లో ఉన్న నారాయణపేటకు రహదారి పనులు సైతం త్వర లో ప్రారంభిస్తామన్నారు. కేవలం పద్నాలుగు నెలల్లోనే మూడు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించిన ఏకైక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని, ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ మేరకు నిధులు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి విషయంలో సహకరించాలని, కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని, మక్తల్ ప్రాంత అభివృద్ధి కోసం ఎవరూ సలహాలు ,సూచనలు ఇచ్చినా వాటిని ఎమ్మెల్యే స్వీకరిస్తారని అన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేపడుతున్న అభివృద్ధి పనులపై ఎవరైనా అవాక్కులు చివాక్కులు పేడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ బోయ రవికుమార్, చంద్రకాంత్ గౌడ్, ఆనంద్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, శివరాం రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శ్రీనివాసులు, ఫయాజ్, నాయకులు వల్లంపల్లి లక్ష్మణ్, చిన్న నర్సిములు, మందుల నరేందర్, వాకిటి శ్యామ్, రవికుమార్, అశోక్ గౌడ్, శేఖర్ , బహదూర్, రాములు,ఆనంద్, రాము ,రత్న కుమార్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సంఘాల శాంతియుత ర్యాలీ



మహబూబ్‌నగర్ డెస్క్ : నారాయణపేట జిల్లా, మగనూర్ మండలం, నేరడగం గ్రామంలో ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతృత్వంలో మైనారిటీ సంఘాలు శాంతియుత ర్యాలీ, నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపట్టినట్లు నిరసనకారులు తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని పభుత్వాన్ని కోరారు. తెలంగాణ వక్ఫ్ బోర్డు గతంలో వక్ఫ్ సవరణ బిల్లు 2024ను వ్యతిరేకించిందని, దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొందన్నారు. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని బోర్డు వాదించిందని తెలిపారు. ఈ నిరసన తెలం గాణలోని మైనారిటీ వర్గాల నుంచి ప్రతిపాదిత సవరణలపై కొనసాగుతున్న ఆందోళనలు వ్యతిరేకతను హైలైట్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు ఖలీల్ అహ్మద్, మొల్ల మైబు, జమీల్ అహ్మద్, చంద వాలి, భాష, మౌలాలీ, హాజు, అకీల్, మైను ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

శ్రీశైల పాదయాత్ర భక్తులకు అన్నదానం



నవతెలంగాణ - క్రిష్టా

వివిధ రాష్ట్రాల నుంచి శ్రీశైలా మల్లికార్జున దర్శనానికి వేలాదిగా బయలు దేరుతున్న భక్తులకు కైలాస ద్వారం వద్ద శ్రీశైలం మల్లికార్జున భ్రమరాంబిక సేవ సమితి ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా మండలంలోని మల్లికార్జున భ్రమరాంబిక సేవా సమితి వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవకృపతో భక్తులకు సేవ చేయ డం సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. భక్తులకు అన్నదానం చేయడం ఆత్మసంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమ రాఘవేంద్ర, సోమ సంతోష్, వీరేష్, బసపసోకర్, సంఘపగౌడ మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

నేడు ముస్లింసోదరులకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ముస్లిం సోదరులు అతి పవిత్రంగా ఉపవాసం దీక్షతో చేసుకొనే రంజాన్ పండుగ సందర్భంగా నేడు శనివారం పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధర్మేందర్ మాతృమూర్తి ఆది గౌరమ్మ దశదిన కర్మలకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి



విష్ణు, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ మురళీధర్, మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండు నరసింహ, జొన్నల బొగుడమాజీ ఎంపీటీసీ బద్య నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ సర్పంచులు వి సత్యం, పగడాల చిన్నయ్య, చిందు వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ రావు, బాలు వెంకటస్వామి మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు బొల్లె విష్ణు మహారాజ్, వెంకటస్వామి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఉగాది పండుగ సందర్భంగా మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో ఈ ఆదివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కురుమయ్య, దామోదర్, ప్రదీప్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.20వేల రూపాయలు, రెండవ బహుమతి రూ.15వేల రూపాయలు, మూడో బహుమతి రూ.10వేల రూపాయలు, నాలుగో బహుమతి రూ.5వేల రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో ఆసక్తి కలిగిన జట్లుకు చెందిన వారు ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటలకు లోపు రూ.500ల ఎంట్రీ ఫీజు చెల్లించి పోటీలలో పాల్గొనాలని, ఏమైనా సందేహాలు ఉంటే 6303447354,7286039048, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అలరించిన ఉగాది కవి సమ్మేళనం

నవతెలంగాణ - కొల్లాపూర్

మంగళకరమైన మామిడి తోరణాలతో, మధుమాసపు కోయిల కూతలతో, హాయిని గొలుపే వాసంత సమీరంతో, కష్టసుఖాలను సమంగా భరించగలమనే విశ్వాసాన్ని కలిగించే షడ్రుచుల ఉగాది పచ్చడి సేవనంతో, భవిష్యత్‌కు మార్గదర్శనం చేసే పంచాంగ శ్రవణంతో ,మదినిండా పరుచుకున్న కోటి ఆశలతో వస్తున్న నూతన సంవత్సరానికి స్వాగతం అంటూ పలువురు కవులు తమ కవితా గానాలను చేసి అందరినీ అలరించారు. శ్రీ విశ్వావసు నామ నూతన తెలుగు సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనాన్ని కొల్లాపూర్ పట్టణంలోని రాణి ఇందిరా దేవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, పూర్వ విద్యార్థుల సహకారంతో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శ్రీ ఇమ్మానుయేల్ సభాధ్యక్షత వహించారు. మాజీ జిల్లా ఉప విద్యా శాఖాధికారి రంగినేని పాపల్ రావు కవి సమ్మేళనాన్ని ప్రారంభిస్తూ, మనం జరుపుకునే పండగలు, ఉత్సవాలు మనలోని ఐక్యతకు చిహ్నాలని, అందరూ కలిసిమెలిసి ఉత్సాహవంతంగా జరుపుకోవడం వెనుక ఎంతో గొప్ప విష యాలు దాగి ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు వేదార్థం మధుసూదన శర్మడా. గుడెలీ శీనయ్యలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది భూజల భాస్కర్ రెడ్డి, కవులు డాక్టర్ పి రామచ ంద్రరావు, ఆర్ వెంకటేశ్వర చారి,డాక్టర్ వి. భాస్కరరావుఆమని కృష్ణ, వేములకోటయ్య, బృంగి కృష్ణ ప్రసాద్, రాఘవేందర్, శ్రీదేవి, వరలక్ష్మి ,రాణి,శ్రీ కుమారి, రాధ, కురుమయ్య,గంగయ్య తదితరులు తమ కవిత గానాలను వినిపించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ - పెంట్లవెలి

జటప్రోలు గ్రామంలో ఉపాధి హామీ పనులను మండల ఎంపీడీవో దేవేందర్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పని సమయంలో అం దరూ జాగ్రత్తలు పాటించాలని వారన్నారు. పండుగ సందర్భంగా గ్రామాలయాలలో పని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరగా వారు దానికి సానుకూలంగా స్పందించి ఆలయ పరిశుభ్రతను తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామన్ గౌడ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



నిందితుడికి జీవిత ఖైదు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళను బెదిరించి కిరోసిన్ పోసి నిప్పంటించి ఆమె చావుకు కారణమైన కేసులో నిందితుడికి జీవితకాల జైలు శిక్షా రూ.10 వేల జరిమానా విధించిన ఘటన గద్వాలలో చోటుచేసుకుంది. నిందితుడికి శిక్ష పడటంలో కృషి చేసిన పోలీస్ అధికారులను ఎస్పీ టి శ్రీనివాస రావు అభినందించారు. అక్రమంగా మహిళ ఇంట్లోకి ప్రవేశించి తనతో కాకుండా ఇతరులతో తిరుగుతందన్న కోపంతో మహిళపై కిరోసిన్ పోసి నిప్పంటించగా కొన్ని రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కేసులో నిందితుడికి జీవితకాల జైలు శిక్ష, ఒక్కొక్కరికీ రూ.10 వేల జరిమానా విధిస్తూ అడిషనల్, సెషన్స్ కోర్టు జడ్జీ మహబూబ్‌నగర్ శుక్రవారం తీర్పును వెల్లడించారు.

కేసు వివరాలు..

ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాల బీసమ్మ(40)తో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న ధరూర్ మండల కేంద్రానికి చెందిన చాకలి వెంకటన్న (42) మహిళ కొన్ని రోజుల నుంచి వేరే వ్యక్తులతో తిరుగుతుందని వేధించేవాడని, ఈ క్రమంలో తేదీ 20.11.2016న మధ్యాహ్నం సమయంలో మహిళ ఇంట్లో పత్తి గిల్లుతూ ఉండగా నిందితుడు చాకలి వెంకటన్న ఇంటికీ వచ్చి ఆ మహిళ వేరే వాళ్లతో తిరుగుతుందన్న నెపంతో బూతులు తిడుతూ, చంపుతానని బెదిరిస్తూ ఇంట్లో ఉన్న కిరోసిన్‌ను ఆమె పోసి అగ్గిపుల్ల గీసి అటించి పారిపోయినట్లు పేర్కొన్నారు. మంటల్లో అరుస్తున్న ఆ మహిళను చుట్టూ ప్రక్కల ఇండ్ల వాళ్లు చూసి మంటలను అదుపులోకి తీసుకువచ్చి అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. తనను చంపాలనే ఉద్యేశం తో కిరోసిన్ పోసి నిప్పం టించిన వెంకటన్న పై తగు చర్యలు తీసుకోవాలని ఆస్పత్రిలో చికిత్స పొందు తూ అదే రోజు స్టేట్మెంట్ ఇవ్వగా ఇట్టి ఫిర్యాదు పై ధరూర్ పోలీసులు క్రైం నం 194/2016 u/s 307IPC and sec 3(2)(v) of SC/ST P Act గా కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. అనంతరం ఆ మహిళ తేదీ 15.12.2016న గౌరవ గద్వాల్ కోర్టు జడ్జీ ముందు మరణ వాంగ్మూలం ఇచ్చి మృతిచెందింది.అనంతరం విచారణ చేపట్టిన అప్పటి డీఎస్పీ బాలకోటి విచారణలో నిందితుడు చాకలి వెంకటన్న మహిళపై కిరోసిన్ పోసి నిప్పంటించినట్లు తేలడంతో నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఎస్పీ టీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు.. డీఎస్పీ వై. మోగిలయ్య సూచనలతో మహబూబ్ నగర కోర్టులో కేసు ట్రయల్ సమయంలో గద్వాల్ సీఐ టీ శ్రీను, ధరూర్ ఎస్ఐ శ్రీ హరి కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకు గౌరవ అడిషనల్ అండ్ సెషన్స్ కోర్టు మహబూబ్‌నగర్‌లో కేసు విచారణ చేపట్టారు. శుక్రవారం అడిషనల్, సెషన్స్ కోర్టు మహ బూబ్ నగర్ జడ్జీ శారదా దేవి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థుడి పై నేరం రుజువైనందున నిందితుడు చాకలి వెంకటన్నకు జీవిత కాల జైలు శిక్ష , రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థుడి కి జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్. హెచ్ రాజేశ్వర్ రావు, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ నర్సింహులు సహకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ నింది తుడికి శిక్ష పడటంలో కృషి చేసిన కేసు ఇన్వెస్టిగేషన్ అధికారులైన అప్పటి డీఎస్పీ బాలకోటి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్. హెచ్ రాజేశ్వర్‌రావు, ప్రస్తుత డీఎ స్పీ వై.మోగిలయ్య, సీఐ టీ.శ్రీను, ఎస్ఐ శ్రీహరి, కోర్టు లైజనింగ్ ఏఎస్ఐ కె .నర్సింహులు, ధరూర్ కోర్టు కానిస్టేబుల్ గజేంద్రలను ఎస్పీ అభినందించారు.

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం గద్వాల నియోజకవర్గంలోని అన్ని మండ లాలు, గద్వాల టౌన్ సంబంధించిన కళ్యాణి లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి గద్వాల అభివృద్ధి సాధ్యమైం దన్నారు. ఇదేవిధంగా అభివృద్ధి కొనసాగాలని గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కొందరు కళ్యాణ లక్ష్మీచెక్కులు రావని ప్రజలకు అపోహ కల్పిస్తున్నారని, అలాంటివి ఏమీ లేవు కళ్యాణ లక్ష్మి చెక్కులకు నమోదు చేసుకోవాలన్నారు. మహిళలు రాష్ట్ర ప్రభు త్వం కళ్యాణలక్ష్మి ,షాదీముబారక్ చెక్కులను అందిస్తామని అన్నారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృథా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్ర తినిధులు, నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'సీఎం రిలీఫ్ ఫండ్'

- జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరిత



నవతెలంగాణ - మల్దకల్

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్ అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ అన్నారు. శుక్రవారం మండలానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. విజయలక్ష్మికి రూ.15,000లు, శేఖర్ కు రూ.19500లు, నందినికి రూ.12,000లు, నాగేష్ బాబుకు రూ.60000లు, అనితకు రూ. 21000లు మొత్తం రూ.1,27,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరితమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పేద, నిరుపేద కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్, రైతు భరోసా, రైతు బీమా పథకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పులిపాటి వెంకటేష్, టీఎస్‌ఆర్ జగదీష్, పటేల్ శ్రీని వాసులు, పెదొడ్డి రామకృష్ణ, దడవాయి నర్సింహులు, పాల్వాయి అయ్యప్ప, జమ్మిచేడు రాము,ఎల్కూర్ నర్సింహులు, గుర్రంగడ్డ కుర్మన్న, ఈశ్వర్,డీ.ఆర్.ముని, రవి తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తులు హల్‌చల్

- పెట్రోల్ బంక్‌లో నగదు, హార్డ్‌డిస్క్ అపహరణ

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని అమరవాయి గ్రామంలో పెట్రోల్ బంక్‌లో దొంగతనానికి పాల్పడిన అనంతరం అయిజ పట్టణంలో పోలీస్‌స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న సిబ్బం దిని కత్తులతో బెదిరించి లక్ష రూపాయల నగదుతో పాటు సీసీ కెమెరాల హార్డ్ డిస్క్‌ను అపరిహరించినట్లు యజమాని బుగ్గారెడ్డి తెలిపారు. రెండు గంటల వ్యవధిలో రెండు చోట్ల దొంగతనాలకు పాల్పడినట్లు తెలి పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని గాలింపులు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



ఇందిమ్మ ఇండ్ల నిర్మాణంపై..
లబ్దిదారులకు అవగాహన : ఎంపీడీఓ



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ నాగర్ దొడ్డి గ్రామంలో 175 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. వాటిలో 9 మంది ఇండ్ల స్థలాలను పరిశీలించి ముగ్గు వేశారు. మల్దకల్ మండలంలో ప్రోగ్రెస్ తక్కువగా ఉన్నందున కలెక్టర్ దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఆయా శాఖల సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయ డంతో నాగర్ దొడ్డి గ్రామానికి చేరుకొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై లబ్ధిదా రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రకాష్ హౌసింగ్ డిఈ పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని..
సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ బీ.ఎం సంతోష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈ బీసీ/ఈ డబ్ల్యూ ఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 5, 2025లోపు (https://tgobmms.cgg.gov.in) ద్వారా తమ కు వర్తించే సంబంధిత కార్పొరేషన్‌లో ఆన్‌లైన్ దరఖా స్తు చేసుకోవాలన్నారు. కార్పొరేషన్ల వారీగా పథకాల వివరాలు పోర్టల్‌లో పొందుపర్చబడినందున, దరఖాస్తుదారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ పథకానికి గ్రామీ ణ ప్రాంతాల్లో ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ,మున్సిపాలిటీ,నగర పంచాయతీల్లో రూ.2.00 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా, ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికీ మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని పేర్కొన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధ్రువపత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూనిట్ ధర రూ.50,000/- లోపు ఉంటే వందశాతం రాయితీ, రూ.50,001-రూ.1,00,000 వరకు 90శాతం రాయితీ, 10శాతం బ్యాంకు రుణం, రూ.1,00,000-రూ.2,00,000 వరకు 80శాతం రాయితీ,20శాతం బ్యాంకు రుణం, రూ.2,00,000-రూ.4,00,000 వరకు 70శాతం రాయితీ, 30శాతం బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా వందశాతం రాయితీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తును OBMMS పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన ధ్రువపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధిఅధికారికి లేదా మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించాలన్నారు. అభ్యర్థులు సందేహాల నివృత్తి కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాల యం లేదా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంను సంప్రదించాలని సూచించారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- అక్రమ కేసులను ఎత్తివేయాలి
- తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ. గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్సార్‌చౌరస్తాలో వివిధ సంఘాల నాయ కులు నిరసనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ గోపాల్ మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దులలో ఖనౌరి, శంభు దగ్గర కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని, దేశవ్యాప్తంగా రుణ విమోచన చట్టాన్ని అమలు చేయాలని ఢిల్లీ సరిహద్దులలో రైతాంగం చేస్తున్న నిరసనలను చేస్తున్న రైతులను కేంద్ర బీజేపీ, రాష్ట్ర ఆప్ ప్రభుత్వాలు కలిసి బుల్డోజర్లతో ట్రాక్టర్లను టెంట్లను తొలగించి జగజిత్ సింగ్ వాలేతో పాటు 350 మంది రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త దేశాన్ని కార్పోరేట్లకు అప్పజెప్పడానికి కంకణం కట్టుకున్నదని, దేశంలో రోజు రోజుకు రైతుల సమస్యలను అధిగమించలేక రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఢిల్లీ సరిహద్దులలో రైతాంగం సమస్యలపై ఉద్యమిస్తుంటే దానిని పట్టించుకోకుండా కార్పొరేట్ల అప్పులను ఈ పదేళ్లలో రూ.16 లక్షల కోట్లు కేంద్ర ప్రభుత్వం మాఫీ చేసిందని,దేశానికి తిండి పెట్టే రైతులకు ఒక్క రూపాయి మాఫీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై ఉద్యమిస్తున్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను బేషరత్‌గా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సమితి ప్రధాన కార్యదర్శి జీ.గోపాల్ , ఎస్‌కే ఎం జిల్లా కన్వీనర్స్ అశన్న, సత్యరెడ్డి, ఈదన్న, సీపీఐ(ఎం) నాయకులు వెంకటస్వామి , నరసింహ, టీపీఎఫ్ రాష్ట్ర కోశాధికారి సంకర ప్రభాకర్ , బీఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, న్యూ డెమోక్రసీ నాయకులు కార్తీక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఆర్మీ సోల్జర్‌గా..
ఒకే కుటుంబంలో ఇద్దరికీ ఉద్యోగాలు



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని తాటికుంట గ్రామానికి చెందిన బోయ దుబ్బోని బాయి బుడ్డన్న కుమారుడు డీబీ సందీప్‌కుమార్ బోయ దుబ్బోని బాయి ఆంజనేయులు కుమారుడు డీబీ కుమార్ నాయుడు ఇద్దరు ఇండియన్ ఆర్మీ సోల్జర్‌గా ఎంపికయ్యారు. తండ్రి వ్యవసాయదారులైనప్పటికీ దేశ సేవకు మించిన సేవలేదన్న సంకల్పంతో ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ కష్టపడి చదవమని ప్రోత్స హిస్తూ చెప్పిన వీరి అన్నగారైన దుబ్బోనిబాయి ఆంజనేయులు సివిల్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహి స్తున్నారని పేర్కొన్నారు. వీరి స్ఫూర్తితో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో దేశసేవ చేయాలన్న సంకల్పంతో కృషి పట్టుదలతో చదివి ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల దేశ సేవ చేసే భాగ్యం కలిగినందుకు అన్న, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంపికైనందుకు ఎంతో గర్వంగా ఉందని. భవిష్యత్‌లో వీరి ప్రేరణతో విధి నిర్వహణలో కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల వారిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు గ్రామ పెద్దలు సివిల్ కానిస్టేబుల్ అభినందించి సన్మానించారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ..ఆనంద నిలయాలుగా తీర్చిదిద్దాలి

- సీడీపీఓ హేమలత



నవతెలంగాణ - మల్దకల్

అంగన్‌వాడీ కేంద్రాలను ఆనంద నిలయాలుగా తీర్చిదిద్దాలని సీడీపీఓ హేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మల్దకల్ అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు సెక్టార్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీడీపీఓ హేమలత హాజరై మాట్లాడుతూ వేసవి సెలవుల కారణంగా 8 గంటల నుంచి 12-30 వరకు పిల్లలకు భోజనం పెట్టి ఇంటికి వదిలిపెట్టాలని, మధ్యాహ్నం నుంచి అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాల్లో పెండింగ్ రికార్డులు, సర్వే అప్డేట్ వివరాలు నమోదు చేసుకో వాలన్నారు. పిల్లల బరువు,ఎత్తు ,టీహెచ్ ఆర్ పంపిణీ, ఎఫ్ ఆర్ ఎస్ ఆన్‌లైన్ నమోదు, ప్రీస్కూల్ మెటీరియల్ తయారు చేసుకోవడం, వంటి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. 65 సంవత్సరాల పైబ డిన టీచర్స్, హెల్పర్స్‌కు ఆరోగ్య పరీక్షల ఆధా రంగా వయసు నిర్ధారించి వాలంటరీ రిటైర్మెంట్ అవకాశం కల్పించడంపై అవగాహన కలిగి ఉండా లని సూచించారు. 7-3 సంవత్సరాల పిల్లల వివరాలను పౌష్టికార పంపిణీ కోసం పోషన్ ట్రాకర్ ఆప్‌లో ఆధార్‌తో అనుసంధానిస్తూ ఈ కేవైసీ, ఫేస్ క్యాప్చర్, వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. పోషణ లోపంతో బాధపడుతున్న పిల్లలను ఫాలో చేస్తూ ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ తల్లిదండ్రుల కౌన్సెలింగ్ చేస్తూ వారిని ఫాలప్‌లో సాధారణ స్థితికి వచ్చేలా చేయాలన్నారు. పుట్టిన వెంటనే పిల్లలందరికీ ఆధార్‌నమోదు చేయిం చేలా అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించి నమోదు చేయించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ఆనంద నిలయాలుగా ఉండేలాగా కేంద్రా లను ఆకర్షణీ యంగా ప్రీస్కూల్ మెటీరియల్‌తో ప్రీ ప్రైమ రీ స్కూల్‌గా మార్చాలని, ప్రీస్కూల్ విద్యను టైం టేబుల్ అనుసరించి పిల్లలతో కృత్యా లను చేయిం చాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లో ముఖ్య మైన 1,65,11,8 రిజిస్టర్‌లను మెయింటెన్స్ చేయాలన్నారు. విధిగా యూనిఫామ్ ధరించా లన్నారు. అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫామ్ ధరించి ప్రీస్కూల్ విద్యను అభ్యసించే లాగా ప్రైవే టుకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు నడపాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ పాటించాలన్నారు. గర్భిణులు, బాలింతలకు స్పాట్ ఫీడింగ్ మాత్రమే అందించాలి, టీ హెచ్ ఆర్ ఇవ్వరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నాగరాణి, వాసంతి , బ్లాక్ కో ఆర్డినేటర్ శశికళతో పాటు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చదువుతోనే సమాజాభివృద్ధి : ఎంఈఓ

- ఘనంగా వార్షికోత్సవం
- అలరించిన సంస్కృతి కార్యక్రమాలు



నవతెలంగాణ - తెలకపల్లి

చదువుతోనే సమాజ నిర్మాణం అభివృద్ధి సాధ్యమని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివగంగ ఫంక్షన్ హాల్లో మండల కేంద్రానికి చెందిన కేకే రెడ్డి పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ 25 వసంతాలుగా కేకే రెడ్డి పాఠశాల మండల కేంద్రం మరియు పరిసర గ్రామాల ఎంతో మంది విద్యార్థులను ఉన్నత విద్యా ప్రమాణాలను అందించి అభివృద్ధి దిశగా పంపించడం విద్య ద్వారా సాధ్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ పాఠశాల నిర్వాహకులు , ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా ప్రమాణాలను ఉపయోగించుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అనంతరం ఈ పాఠశాల నుంచి ఉన్నతంగా ఎదిగిన విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు మండల ప్రజలను అలరించాయి ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొత్తపల్లి లక్ష్మారెడ్డి, ఆర్గనైజర్ కే రఘురాం రెడ్డి, ప్రిన్సిపాల్స్ కార్తీక్, బాలు, అనిత ఉపాధ్యాయులు ఎండి పాషా విష్ణువర్ధన్‌గౌడ్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి : బీఆర్ఎస్‌వీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో ముఖ్యమంత్రి కుమ్మక్కై, పదవతరగతి ప్రశ్నాపత్రాలు లీక్ చేయిస్తున్నారని, ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై పదోతరగతి ప్రశ్నపత్రాలు అమ్ముకున్న సీఎం విద్యాశాఖను తన ఉద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి పరీక్ష లకు ముందు విద్యాశాఖ రివ్యూ నిర్వహించకుండా పరీక్షలు నిర్వహి ంచడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లలో పేపర్ లీక్ అయిందన్నారు. పేపర్ లీక్‌లకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని, రాష్ట్రంలో ఇప్పటి వరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్న పత్రాలు లీక్ కావడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమ వుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కై కాంగ్రెస్ ఎమ్మెల్యేలే పేపర్ లీక్‌లకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే కేటీఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారని అన్నారు. పేపర్ లీక్‌ల కేసులో అసలు నిందితులను తప్పించారన్నారు. ఇప్పటికైనా ఇలాంటి వాటికి దూరంగా ఉండలని అన్నారు. పోలీసులు చట్ట ప్రకారం నడుకుంటే మంచి దని హితవు పలికారు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి..మేము అధికారంలోకి వచ్చాక అన్ని తెలుస్తాం.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ పీజీ సెంటర్ అధ్యక్షుడు ఓంకార్, రాజశేఖర్, మహేష్, ప్రకాష్, రాజు, జాన్, స్వామి, రాజేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవ తెలంగాణ - వెల్దండ

గిరిజనులు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్ర శాసనసభలో ఆమోదానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి , ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్ర పటాలకు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై గిరిజన సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మోతిలాల్ నాయక్ , ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శంకర్ నాయక్ లు మాట్లాడుతూ.. లంబాడీ భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ముఖ్యమంత్రికి జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. శాసన సభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి గోర్ బోలి భాషను 8 వ షెడ్యూల్లో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కార్డు రామ్ , గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయం వైస్ చైర్మన్ అరుణ్ నాయక్ ,నర్సింగ్ నాయక్, గోపాల్ నాయక్, భక్యా నా యక్, సుధీర్‌నాయక్, రఘునాయక్, రవి నాయక్, లాలూ నాయక్ ,జయ రాం నాయక్, సాల్య నాయక్, ఛంద్యా నాయక్ ,పంతు నాయక్ ,మణిపాల్ నాయక్, కీమ్య నాయక్, గోపాల్ నాయక్ ,చందు నాయక్, సీత్య నాయక్, విజయ్ నాయక్,లక్ష్మణ్ నాయక్ ,రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నూతన మసీదు ప్రారంభం



తిమ్మాజిపేట : మండల కేంద్రంలో శుక్రవారం నూతన మసీదును ముస్లిం మత పెద్దలు గ్రామ స్తులు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమానికి చీఫ్ గెస్ట్ గా తస్లీమ్ అన్సారి హాజరై నూతన మసీదును ప్రారంభించారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఆర్గనైజర్లు రఫీక్ పూర్ రహమాన్ అబ్దుల్ అలీ, కాజా నిజాముద్దీన్, రబ్బాని సందాని పాల్గొన్నారు.